## దేశాభివృద్ధిలో స్త్రీ శక్తిని చాటండి

### మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపు



మహిళా ప్రతిభావంతులను సన్మానిస్తున్న మాజీ గవర్నర్ దత్తాత్రేయ ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ, మైసమ్మ గూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ ఆడిటోరియం ప్రాంగణంలో స్త్రీ శక్తి ప్రతిభ అవార్డ్స్ 2025 ఇండియా మోస్ట్ ఇన్స్పైరింగ్ ఉమెన్స్ లీడర్స్ సెలెబ్రేషన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మలారెడ్డితో కలిసి పలు రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన మహిళామణులను సన్మానించి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, స్త్రీ శక్తి లేకుండా సమగ్ర ప్రగతి సాధ్యం కాదని అన్నారు. వివిధ రంగాల్లో మహిళలు నాయకత్వం వహిస్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడం సమాజానికి శుభపరిణామమని, మహిళా నాయకత్వం బలపడితే దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల సాధికారతకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, మల్లారెడ్డి యూనివర్సిటీ వేదికగా మహిళా ప్రతిభను గౌరవించడం గర్వకారణమని, విద్య, వైద్యం, మీడియా, పరిపాలన, సామాజిక సేవ వంటి రంగాల్లో మహిళలు సాధించిన విజయాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. మహిళల మిగతా 4లో



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు



ద్రౌపదిముర్ముకు హాకీంపేట్ ఎయిర్‌పోర్టులో వీడ్కోలు పలుకుతున్న కలెక్టర్ మనుచౌదరి,



వీడ్కోలు పలికిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సిఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

### ముగిసిన శీతాకాల విడిది ఢిల్లీకి పయనమైన ద్రౌపదిముర్ము హాకీంపేట్ ఎయిర్‌పోర్టులో వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 22, ప్రభాతవార్త :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హాకీంపేట్ ఎయిర్‌పోర్టులో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిలు ఘనంగా వీడ్కోలు పలికారు. వారితో పాటు రాష్ట్ర మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహేశ్‌భగవత్ ఐపిఎస్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి,పలువురు ఘనంగా రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు. ఈ నెల 17వ తేదీ నుంచి 22వరకు రాష్ట్రపతి శీతాకాల విడిది బస నగరంలోని బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో చేశారు. ఇక సోమవారం సాయంత్రం భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శీతాకాల విడిది ముగించుకుని మేడ్చల్ జిల్లా హాకీంపేట్ ఎయిర్‌పోర్టుకు సాయంత్రం చేరుకున్నారు. రాష్ట్రపతి నిలయంలో ఆమె ఐదు రోజుల పాటు గడిపి నగరంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనటం జరిగింది. ఇక శీతాకాల విడిది ముగింపుకుని తిరిగి ఢిల్లీకి హాకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ఇండియన్ ఎయిర్ పోర్సు ప్రత్యేక విమానంలో బయలు దేరారు. హాకీంపేట్ ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు వీడ్కోలు పలికే కార్యక్రమంలో పలువురు రాష్ట్ర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిదులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందున్నది ముసళ్ల పండుగేనా?

### త్వరలోనే మండల, జడ్పీ ఎన్నికలకు నోటిఫికేషన్?

### పంచాయతీ పోరులో ఫలితాల తీరుపై పార్టీల క్యాడర్ కలవరం







- 153 స్థానాలకు 85కే కాంగ్రెస్ పరిమితం
- ఎమ్మెల్యే చక్రం తిప్పినా చతికిలపడిన అభ్యర్థులు
- అభ్యర్థుల ఎంపికలో తప్పటడుగులు, రెబల్స్ బెడద
- బిఆర్‌ఎస్‌లోనూ వర్గపోరుతో పట్టు తప్పిన పల్లెలు
- 65 స్థానాల్లోనే గెలుపు బావుటా
- ఒకే ఒక స్థానంతో బిజెపి అభాసుపాలు
- షాద్‌నగర్‌లో దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టిన పార్టీల ప్రముఖులు

**షాద్‌నగర్, డిసెంబరు 22. ప్రభాతవార్త:** ఏడాదిగా ఎదురు చూస్తున్న పంచాయతీ పోరులో నెల రోజులుగా తలమునకలైన నేతలు హమ్మయ్య అనుకుంటున్న తరుణంలో స్థానిక సంస్థలకు ఎన్నికల నగారా త్వరలో మోగనుందన్న వార్తలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఈఏడాది అక్టోబరులో మండల పరిషత్, జిల్లా పరిషత్ సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్లు కూడా స్వీకరించింది. బిసి రిజర్వేషన్లపై వివాదం కారణంగా కోర్టు ఆదేశాల నేపథ్యంలో ఎన్నికలు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఇటీవల పంచాయతీ ఎన్నికలకు నిర్వహించిన రిజర్వేషన్ కోటా ప్రకారమే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు త్వరలోనే ఎన్నికల సంఘం నోటీఫికేషన్ జారీచేయనుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో నువ్వా, నేనా అన్న రీతిలో రాజకీయ పార్టీల మద్దతు దారులు పోటీపడ్డారు. ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తుచేసి తమ కల సాకారం చేసుకున్నారు. అనుకున్నట్లుగానే అధికార పార్టీ నియోజకవర్గంలో ఆధిపత్యాన్ని చాటింది. బిఆర్‌ఎస్ కూడా తామేమి తక్కువ కాదని కాంగ్రెస్ అభ్యర్థులకు చుక్కలు చూపించి తన ఉనికిని నిలబెట్టుకుంది. బిజెపి ఏ మాత్రము పుంజుకోక నామమాత్రంగా మిగిలిపోయింది. నియోజకవర్గంలోని నందిగామ, ఫరూక్‌నగర్, కొత్తూరు, కేశంపేట, కొందుర్గు, చౌదరిగూడ మండలాల్లోని 153 గ్రామ పంచాయతీలలో ఆరు ఏకగ్రీవం అవ్వగా, 85 స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు విజయ ఢంకా మోగించారు, 65 మంది బిఆర్‌ఎస్, ఇద్దరు బిజెపి మద్దతుదారులు విజయకేతనం ఎగుర వేయగా ఒక తటస్థ అభ్యర్థి గెలుపొందారు. ఈ ఫలితాలను విశ్లేషితే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు బిఆర్‌ఎస్ గట్టిపోటీ ఇచ్చి తన బలాన్ని నిరూపించుకుందనే చెప్పాలి. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే చక్రం తిప్పినా కొన్ని చోట్ల పార్టీలో అంతర్గతంగా చోటుచేసుకున్న పరిణామాలు కాంగ్రెస్ బలాన్ని దిగజార్చాయని పరిశీలకులు పేర్కొంటున్నారు. అభ్యర్థుల ఎంపికలో అక్కడక్కడా తప్పటడుగులు పడటం, రెబల్స్ బెడద వంటి పరిణామాలతో కచ్చితంగా గెలవాల్సిన కొన్ని సీట్లలో ఆ పార్టీ మద్దతుదారులు ఓటమిపాలయ్యారు. ఇక బిఆర్‌ఎస్ విషయానికొస్తే గామీణ ప్రాంతాల్లో సత్తా ఉన్నప్పటికీ ఆ పార్టీ వర్గపోరుతో ఆ పార్టీ సతమతమైంది. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వర్గాలు ఎన్నికల బరిలో బాహాబాహీకి దిగడంతో వాళ్లలో వాళ్లకే పోటీ ఏర్పడి ఫలితాలపై ప్రభావం చూపించింది. ఈ విషయంలో పార్టీ వర్కింగ్ నప్రసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ జోక్యం చేసుకోవడంతో ఇక నుంచి అయినా ఇరు వర్గాలు కలిసి పనిచేస్తాయా లేదా అనేది బిఆర్‌ఎస్ శ్రేణుల్లో చర్చనీయాంసమైంది.

ఇంతలోనే త్వరలో రానున్న అసలు మిగతా 4లో

## పల్లెతల్లి సేవకు కదలి రండి..

### గ్రామసీమలే దేశానికి పట్టుగొమ్మలు

### కొత్త సర్పంచ్‌లకు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పిలుపు

**తాండూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త :** సర్పంచ్ పదవి కాదు, బాధ్యత.. పల్లెతల్లి సేవకై ప్రథమ పౌరులు అంకితం కావాలని తాండూరు ఎమ్మెల్యే బీ.మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహాత్ములు కలలు గన్న విధంగా గ్రామసీమలు దేశానికి పట్టుగొమ్మలు కావాలని అన్నారు. కొత్త సర్పంచ్‌ల ప్రమాణస్వీకార మహోత్సవంలో భాగంగా సోమవారం పెద్దేముల్ మండలం కందనెల్లి, గాజీపూర్, తాండూరు మండలం కరణ్‌కోట, గౌతాపూర్, బషీరాబాద్, కాశీంపూర్ గ్రామాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పంచాయతీల పగ్గాలు సర్పంచ్‌ల చేతుల్లోకి వచ్చాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గ్రామాలకు కథానాయకులు సర్పంచ్‌లేనని కొనియాడారు. గ్రామంలో ఎంతోమంది ఉన్నా ఒక్కరే సర్పంచ్ అవుతారని, దాన్ని అదృష్టంగా భావించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఊళ్లో ఎవరికి ఆపద వచ్చినా సర్పంచే గుర్తుకు వస్తారని, వారికి అండగా నిలిచి మనోధైర్యం నింపాలని కోరారు. సర్పంచ్ విధులు, బాధ్యతలు తెలుసుకోవాలని ఉద్ఘాటించారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామకార్యదర్శి సమిష్టి నిర్ణయాలు తీసుకుంటేనే గ్రామం బాగు పడుతుందని చెప్పారు. రెండేళ్లుగా పాలకవర్గాలు లేక గ్రామాల్లో పాలన కుంటుపడిందని చెప్పారు. రెండేళ్లుగా నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయబోతోందని తెలిపారు. ఎన్నికల వాగ్ధానాలను దశలవారీగా నెరవేర్చాలని సూచించారు. అందుకు సరిపడా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం యువజన సంఘాల,ఉద్యోగులు, మేధావుల సలహాలుసూచనలు తీసుకోవాలని ఆయన సూచించారు. సర్పంచ్‌ల పనితీరే భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా చేస్తుందని వ్యాఖ్యానించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి నిధులు ఇస్తామని ఆయన వివరించారు. కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషణ్ సభ్యులు రమేష్ మహారాజ్, డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, పార్టీ శ్రేణులు, ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తున్న కరణ్‌కోట సర్పంచ్ రాజ్‌కుమార్

**కొత్త సర్పంచ్‌లు వచ్చేశారోచ్.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రమాణాల కోలాహలం** 4



గోశాలను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం

## దేశ సంస్కృతికి గోమాత ప్రతీక

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

**మేడ్చల్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** దేశ సంస్కృతికి గోమాత ప్రతీక అని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ, మైసమ్మ గూడలోని నర్సింహా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో నూతనంగా ఏర్పాటు చేసిన గోశాల, ఐటీ బ్లాక్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి విద్యే ప్రధాన ఆధారం అని, విద్యతో పాటు గ్రామీణ విలువలు తెలుసుకోవడానికి ఈ గోశాల విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యలో నూతన సాంకేతికత, ఆవిష్కరణలు, పరిశోధనలకు ఆధునిక వసతులు దోహదపడతాయని తెలిపారు. గోశాల వంటి సాంస్కృతిక-సామాజిక కార్యక్రమాలు యువతలో విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఐటీ బ్లాక్ ద్వారా విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు అందుబాటులోకి వస్తాయని, ప్రభుత్వం విద్యా రంగానికి నిరంతరంగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. డిజైన్ థింకింగ్, వ్యాపార దృక్పథం పెంపొందుతాయని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలేజ్ చైర్మన్ నర్సింహరెడ్డి, కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, కోశాధికారి త్రిలోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్, అద్యాపకులు పాల్గొన్నారు.



దేవరయాంజాల్‌లో గణితశాస్త్ర ఉపాధ్యాయులను సన్మానించిన జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి తదితరులు

**రామానుజన్ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం**

పలుచోట్ల జయంతి వేడుకలు

గణితశాస్త్ర ఉపాధ్యాయులకు సత్కారం 4

**అగ్ని ప్రమాదాల నివారణకు మాక్ డ్రిల్**

**ఫిర్యాదులను పరిష్కరించండి**

**అనంత లీలలు**





## కేరళలో కుబేరుడు కల్ఖోడలో కుచేలుడు

- కర్ణాటక సరిహద్దులో అనంత పద్మనాభ స్వామి
- అటవీప్రాంతంలోని కొలువై ఉన్న స్వామి
- కోరిన వారికి కొంగు బంగారంగా ఖ్యాతి
- వందల సంవత్సరాల చరిత్ర
- కోనేరు నుంచి నిరంతరాయంగా శివలింగంపై జలధార
- మండువేసవిలోనూ చుక్కకూడా ఇంకని నీరు
- కోనేటి నీరు సర్వవ్యాధి నివారణమని నమ్మకం
- ఇంత మహిమాన్వితమైనా ధూప దీప నైవేద్యాలకు కరవు
- ఆలయానికి వెళ్లాలంటే మెట్టుమెట్టుకు అష్టకష్టాలు
- దేవాదాయశాఖ దృష్టిపెట్టాలని స్థానికుల వేడుకోలు



బంట్వారం-కల్కోడ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి, శివలింగంపై పడుతున్న కోనేటి జలధార

**బంట్వారం. డిసెంబరు 22. ప్రభాతవార్త:** అక్కడ కుబేరుడు..ఇక్కడ కుచేలుడు అన్న తీరుగా శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయాలు ఉన్నాయి. అనంత పద్మనాభ స్వామి ఆలయం అనగానే కేరళ లోని తిరువనంతపురం శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం టక్కున గుర్తుకు వస్తుంది. ఎందుకంటే... గతంలో ఆలయంలో వజ్ర వైడూర్యాలు బయటపడడంతో తిరువనంతపురం అనంత పద్మనాభస్వామి ఆలయం ప్రఖ్యాతి గాంచింది. కేరళ లోని స్వామివారు కుబేరునిలా సకల భోగాలు అ నుభవిస్తుంటే.. ఈ ప్రాంతంలోని అనంత పద్మనాభ స్వామి వారు కుచేలుడిని తలపించేలా కనీసం ధూప దీప నైవేద్యాలు సైతం నోచుకోవడం లేదు. ఏ గుప్త నిధులూ లేకపోయినా ఎంతో మహిమగల అనంత పద్మనాభ స్వామి ఆలయాలు మన ప్రాంతంలో సైతం ఉన్నాయి. తెలంగాణ రాష్టనికి వస్తే తెలంగాణ ఊటీగా పేరొందిన వికారాబాద్ అనంతగిరి లోని శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయం ప్రసిద్ధి గాంచింది. పర్యాటకంగా సైతం అనంతగిరి అభివృద్ధి చెందడంతో అనంతగిరి లోని శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయం అంటే తెలియని వారు ఉండరు. దీంతో ఈ ఆలయం ఎంతో అభివృద్ధి చెందింది. ఇవే కాకుండ జిల్లాలోని మారుమూల ప్రాంతంలో సైతం మరో అనంతపద్మనాభస్వామి ఆలయం ఉంది. ఆ ఆలయం ఎంతో మహిమాన్వితమైన ఆలయమని స్థానికులు పేర్కొంటున్నారు. ఎంతో మహిమ గల ఆలయం అయినప్పటికీ ధూప దీప నైవేద్యాలకు సైతం నోచుకోవడం లేదు. వివరాల్లోకి వెళితే కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన బంట్వారం-కల్ఖోడ గ్రామాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో పురాతన శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం ఉంది. ఈ ఆలయం కొన్ని వందల సంవత్సరాల క్రితమే ఇక్కడ వెలిసింది. ఆలయం ప్రకృతి రమణీయంగా ఉన్న అటవీ ప్రాంతంలోని ఓ గుహలో స్వామివారు కొలువై ఉన్నారు. ఆలయ గర్భగుడి లో సైతం ఓ కోనేరు ఉంది. ఆలయం కింది భాగంలో మరో కోనేరు ఉంది. ఈ ఆలయానికి వచ్చి స్వామి వారి దర్శనం చేసుకుంటే కోరిన కోరికలు ఇట్టే నెరవేరుతాయని స్థానికుల నమ్మకం. వందల సంవత్సరాల చరిత్ర ఉన్న ఆలయం కనీసం ధూప దీప నైవేద్యాలకు నోచుకోవడం లేదు. వికారాబాద్ అనంతగిరి అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి.. ఇక్కడి నుంచే అనంతగిరికి పయనమయ్యారని ఆలయ చరిత్ర తెలిసినవారు చెబుతున్నారు. ఇక్కడ వెలిసిన అనంత పద్మనాభ స్వామిని అనంతగిరి స్వామిగా స్థానికులు పిలుస్తారు. ఎంతో మహిమగల స్వామివారు అయినప్పటికీ కనీసం ధూపదీప నైవేద్యాలకు నోచుకోవడం లేదంటే దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యమేనని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు స్పందించి ఈ ఆలయంలో ధూప దీప నైవేద్యాలు జరిగేలా చూడాలని, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

**-నిరంతరాయంగా జలధార..**

ఈ అనంత పద్మనాభ స్వామి ఆలయం ఓ గుట్ట మధ్యలో గుహలో ఉంటుంది. ఆలయం క్రింది భాగంలో ఉండే కోనేరు లోతు తక్కువగా ఉండటంతో నిరంతరాయంగా జలం కోనేరు నిండి శివలింగంపై జలధార పడుతుంది. మండు వేసివిలో సైతం ఆలయ కోనేటిలో నీరు ఇంకిపోదు. కోనేటి నుంచి నీరు పైకి ఉబికి వచ్చి కోనేరు నిండగానే బయటికి కోనేటి నీరు ప్రవహిస్తుంది. ఏదైన శారీరక, మానసిక సమస్యలు ఉన్న వారు ఈ కోనేటి నీరు తాగడం, కోనేటి నీటితో స్నానమాచరించడం వంటివి చేస్తే సర్వ శుభాలు కలుగుతాయని ఇక్కడి భక్తుల నమ్మకం.

**-ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలి..**

అనంత పద్మనాభ స్వామి ఆలయం ప్రకృతి ఒడిలో కొలువుదీరినట్లుగా ఉంటుంది. ఆలయాన్ని దర్శించుకుంటే భక్తి భావనతో పాటు ఎంతో అహ్లాదభరితమైన అనుభూతి కలుగుతుంది. ఆలయ ప్రధాన గుహ చేరుకోవాలంటే ఫీట్లు చేయాల్సిందే. ఆలయ కోనేటి నుంచి స్వామి వారు కొలువై ఉన్న గుహ వద్దకు చేరుకోవాలంటే సరైన మెట్లు లేక భక్తులు గుట్ట ఎక్కేటప్పుడు కిందకు జారి పడుతుంటారు. కనీస మెట్ల మార్గం నిర్మిస్తే బాగుంటుందని పలువురు భక్తులు కోరుతున్నారు. అదేవిధంగా ఆలయం వద్ద కనీస వసతులు సైతం లేవు. ఆలయానికి వచ్చే రోడ్డు మార్గం సైతం సరిగ్గా లేకపోవడంతో వాహనదారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం స్పంధించి ఆలయ అభివృద్ధికి నిధులు కెటాయించడం తో పాటు ఆలయానికి వచ్చే రోడ్డు మార్గాలు నిర్మించాలని పలువురు భక్తులు కోరుతున్నారు.



## దిగువ పొలాలకు నీరు విడుదల

**తలకొండపల్లి, డిసెంబరు22, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని సహదేవ సముద్రం (చెరువు తుము) నుండి దిగువ పంటపొలాలకు నీటిని విడుదల చేసిన గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దిలి. శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ చెరువులో అందుబాటులో ఉన్న నీటిని వ్యవసాయ అవసరాల కోసం రైతులకు వదలడం జరిగింది. రైతన్నే రాజు అని నమ్మే మన గ్రామంలో, చెరువు నీరు పంటలకు ప్రాణం పోసేలా విడుదల చేయబడింది. ఈ నీటితో పచ్చని పొలాలు, సమృద్ధిగా పంటలు పండాలని ఆకాంక్షి స్తున్నాం.



అధికారులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శంకర్‌నాయక్

## ట్రైనీ అధికారులకు శిక్షణ

**ఆమనగల్లు, డిసెంబరు22, ప్రభాతవార్త:** మున్సిపల్ కమిషనర్లుగా ఉద్యోగాలు పొందిన అధికారులకు ఆమనగల్లు మున్సిపాలిటి కార్యాలయంలో విధుల నిర్వహణపై అవగాహన శిక్షణను స్థానిక మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్ కల్పించారు. కావటి మల్లేశ్, సమ్రీన్‌నాజ్ ఇర్షాద్‌లు గ్రూప్1 ద్వారా మున్సిపల్ కమిషనర్‌లుగా నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వ ఆదేశానుసారం విధుల పట్ల వారు ఆమనగల్లు మున్సిపాలిటి కార్యాలయంలో అవగాహన పొందారు. సోమవారం పట్టణంలోని పలు వాణిజ్య ప్రాంతాల్లో పర్యటించి రివిజన్ పిటిషన్‌కు సంబంధించి క్షేత్రస్థాయిలో స్థానిక కమిషనర్ శంకర్‌నాయక్ సమక్షంలో పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఇంఛార్జి మేనేజర్ ఆంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ అఫ్రోజ్, బిల్ కలెక్టర్లు నల్లబోలు సాయి, దశరథ్ తదితరులు ఉన్నారు.

## తోడు నీడ ఫౌండేషన్ స్వెటర్‌ల పంపిణీ

**రెడ్డిపల్లి ప్రభుత్వ బడిపిల్లలకు చలినితట్టుకునేందుకు సహాయం**



**మొయినాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలో రెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తోడు నీడ ఫౌండేషన్ స్వెటర్‌లను పంపిణీచేసింది. చలికాలంలో విద్యార్థులకు ఆరోగ్యం దృష్ట్యా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ ఫౌండేషన్ తరుపున 100 మంది విద్యార్థులకు స్వెటర్లు అందజేశామని తెలిపారు. విద్యార్థులు చలికాలంలో అనారోగ్యబారినపడకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత వహించాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేస్తునామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు. పదోవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోడు నీడ ఫౌండేషన్ రాజేష్, సెక్రెటరీ తోడు నీడ ఫౌండేషన్ పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు ముజీబ్, రవీందర్, శివకుమార్, పూర్ణచంద్రరావు, శకుంతల, కవిత, సుధాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి నిలయంలో సోలార్ వెలుగులు

**షాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని ఎలుగొండ గూడ ప్రభుత్వ పాఠశాలలో సోలార్ దీపాలను ఎంపిడివో అపర్ణ సహకారంతో ఏర్పాటు చేశారు. జిల్లాస్థాయి స్వచ్ఛ పురస్కారం అందుకున్న పాఠశాలకు, సోలార్ వెలుగులు అదనంగా నిలిచాయి. పాఠశాల బలోపేతానికి ప్రధానో పాధ్యాయుడు మల్లేష్ గౌడ్ గ్రామస్తుల సహకారం తీసుకొని కృషి చేస్తున్నారు.



ఎలుగొండ గూడా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటైన సోలార్ లైట్లు

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**షాద్‌నగర్ టౌన్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ముప్పైఐదవ (35) రోజు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం దాత ఇరువెంటి హేమమాలి నవీన్ కుమార్ దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి అన్న దాత కుటుంబసభ్యులు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వమప్ప, వాసవి కన్యాకా పరమేశ్వరి అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాస్ గుప్త గారు, మంజూశ్రీ రఘు, ఎంసాని శ్రీనివాస్, పెద్ది రామ్మోహన్, ఎద్మ రఘుమరెడ్డి, బొజ్జ ముత్యాలు, కూచి ప్రవీణ్, లక్కాకుల రమేశ్, సప్తగిరి అశోక్, మధురాపూర్ రవి, గార్లపాటి శ్రీను, గౌరి శంకర్ మరియు శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిర కమిటీ సభ్యులు అలాగే శివమారుతీ అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములు, మరియు పొగాకు సురేష్ స్వామి, అల్లాడ శ్రీధర్ స్వామి, సంతోష్ స్వామి, కుకుడాల విజయ్ స్వామి, శ్రీనివాస్ రెడ్డి స్వామి, నమస్తే తెలంగాణ శివ, సిటికేబుల్ శ్రీను, గడ్డమిది జంగయ్య, పాండు, మేనేజర్ రాజగోపాల్ తదితర అయ్యప్ప భక్తులు, స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**షాద్‌నగర్ టౌన్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** ఓంకార్ సాహితి విద్యాలయం ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ గణిత ఉపాధ్యాయుడు పాండు రంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యం. కె. రాజన్. ప్రిన్సిపాల్ అజిత రాజన్, గణిత ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది సమక్షంలో. విద్యార్థులు వివిధ గణిత నమూనాలు మరియు కళలు, చేతితో తయారుచేసిన ప్రతిమలు, చిత్రలేఖనం, మొదలైన అంశంలో తమ ఆసక్తి మరియు ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం వినూత్నమైన, తార్కిక ఆలోచనను ప్రోత్సహించడం మరియు విద్యార్థులలో గణితంపై ప్రేమను పెంపొందించడం, కళలు సాంస్కృతిక విద్యయందు పిల్లలకు ఆసక్తిని పెంపొందించడం, రోజువారి జీవితంలో ఉపయోగపడే విధంగా ఎంతో అద్భుతంగా ప్రదర్శన చేశారని ముఖ్య అతిథిగారు అభినందించారు.



రామానుజన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

# ప్రకృతి విపత్తులపై.. నాట్కో పరిశ్రమలో మాక్ డ్రిల్

**వీక్షించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**
**అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని వివరించిన నాట్కో ప్రతినిధి**

**నందిగామ, డిసెంబరు22, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు, పరిశ్రమలో రసాయన పేలుళ్ల తదితర ప్రమాదాలు సంభవించినప్పుడు చేపట్టవలసిన చర్యలపై నాట్కో సేఫ్టీచౌదరి వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా సన్నద్ధం కావాలో క్లుప్తంగా వివరించారు. సోమవారం నందిగామ మండలం మేకగూడ శివారులో ఉన్న నాట్కో పరిశ్రమలో నిర్వహించిన మాక్ డ్రిల్‌ను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వీక్షి ంచారు. నాట్కో ప్రతినిధి విపత్తులు, వరదలు, ఊహించని రీతిలో ప్రమాదాలు జరిగిన క్రమంలో ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు చేపట్టవలసిన చర్యలపై మాక్ డ్రిల్‌ను ఉద్దేశించి చౌదరి మాట్లాడారు. విపత్తులపై సమాచార సేకరణ, స్పందించేందుకు వీలుగా జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 040,23237416,9849906949 ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సరిత, ఎమ్మార్వో సైదులు, ఎంపీడీవో సుమతి, అడిషనల్ డీసిపి పూర్ణచందర్, ఏసిపి శ్రీకాంత్ గౌడ్, అగ్నిమాపక దళాధికారి బుల్లి మనోహర్ రెడ్డి, బి శ్రీనివాస్, బి జగన్, డి ఎం హెచ్ ఓ లలితా దేవి, డిప్యూటీ డిఎంహెచ్వో విజయలక్ష్మి, డాక్టర్ అంబిక, స్రవంతి, స్థానిక ఇన్స్పెక్టర్ లు ప్రసాద్, నరసయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, నాట్కో ప్రతినిధులు స్టోర్ జిఎం శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కృష్ణారావు, హెచ్ ఆర్ మేనేజర్లు సత్యనారాయణ, సాంబశివరావు, ఎస్ఐలు దేవరాజ్, కావలి యాదయ్య, సత్యశిలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణ చట్టం చేయాలి

-24న సచివాలయం ముట్టడికి పాదయాత్రతో బయలు
-మార్గమధ్యలో అడ్డుకున్న పోలీసులు



ఆమనగల్లులో సమావేశంలో మాట్లాడుతున్న అండేకర్ యాదిలాల్

**ఆమనగల్లు, డిసెంబరు22, ప్రభాతవార్త:** న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు హనుమంతురెడ్డి అన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావలసిన అవసరం ఎంతైన ఉందని ఆయన పేర్కొన్నారు. న్యాయవాదుల హక్కుల సాధన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు24న సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అందుకు ఆమనగల్లు అధ్యక్షులు అండేకార్ యాధిలాల్ ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణం నుండి పాదయాత్రతో బయలు దేరుతున్నట్లు ఆయన వివరించారు. సోమవారం పాదయాత్ర ప్రారంభం సందర్భంగా ఆమనగల్లు పట్టణంలోని జూనియర్ కోర్టు ఆవరణలో ఛలో సెక్రెటేరియట్ పాదయాత్ర ప్రారంభ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు హనుమంత్ రెడ్డి, ఫణీంద్ర భార్గవ్, రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, కార్యదర్శి కార్తీక్, షాద్‌నగర్ అధ్యక్షులు వేణుగోపాలరావు, మహేశ్వరం అధ్యక్షులు హరికిషన్ గౌడ్, కార్యదర్శి సుభాష్ రెడ్డి, ఖుషి ఫౌండేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది మదుపు శశికాంత్‌లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. అండేకర్ యాదిలాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణకు ప్రభుత్వం వెంటనే చట్టం చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం దక్కడమే లక్ష్యంతో న్యాయవాదులు తమవృత్తిని కొనసాగిస్తారని చెప్పారు. ఆ క్రమంలో నిందితులకు న్యాయవాదులు శత్రువులుగా భావించి దాడులకు పూనుకుంటున్నారని చెప్పారు. దాడులు ఈమధ్య అంతకంతకు పెరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాడులతోపాటు కొందరు న్యాయవాదులు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యాయ పరిరక్షణలో తమకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించవలసిన అవసరం ప్రస్తుతం ఏర్పడిందన్నారు. అందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం అమలు చేసి న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. న్యాయవాదులు, వారి కుటుంబాల్లో నెలకొన్న అభద్రత భావాన్ని తొలగించేందుకు ప్రభుత్వం చట్టం తీసుకురావాలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. అలాగే న్యాయ వాదులకు భీమా, ఆరోగ్య కార్డులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండే కార్ యాధిలాల్. ప్రధాన కార్యదర్శి దుద్దు ఆంజనేయులుయాదవ్. ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ. సంయుక్త కార్యదర్శి విజయ్‌కుమార్. కోశాధికారి కొప్పుకృష్ణ. లైబ్రరీ కార్యదర్శి వసుప్పుల మల్లేష్. క్రీడా కార్యదర్శి ఏ శేఖర్. సీనియర్ న్యాయవాదులు లక్ష్మణశర్మ. చిందం కృష్ణయ్య. న్యాయవాదులు మధుగౌడ్, జగన్‌గౌడ్, సంతోష్. ఆంజనేయులు. దేవేందర్. శివశంకర్. మహేశ్వర్. మహేష్, బిక్యనాయక్. శ్రీనివాస్, శిరీష్. శ్రీశైలం, రమేష్. శిరీష. సునీత తదితరులు ఉన్నారు.

**పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు.....**

డిసెంబర్24న సచివాలయం ముట్టడికి ఆమనగల్లు నుండి పాదయాత్రతో బయలుదేరిన న్యాయవాదులను స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. మండల పరిధిలోని అయ్యసాగర్ క్షేత్రం వద్ద ఎస్సై బి. వెంకటేశ్ ఆధ్వర్యంలో పాదయాత్రను అడ్డుకుని న్యాయవాదులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచికత్తుపై విడిచిపెట్టారు. న్యాయవాదుల దక్కవలసిన హక్కులను సాధించేవరకు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదనే, అరెస్టులతో న్యాయవాదుల గొంతులు నొక్కలేరని, హక్కులను కాలరాయలేరని అధ్యక్షులు అండేకర్ యాదిలాల్ అన్నారు.

# విద్యార్థిదశలో క్రీడలు ఎంతో అవసరం

..ప్రతి పాఠశాలలో విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి
..మొయినాబాద్ ఎంఈవో మల్లయ్య
..ఛాలెంజర్స్ స్కూల్లో అట్టహాసంగా కార్నివాల్

**మొయినాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** విద్యార్థి దశలో క్రీడలు ఎంతో అవసరమని, విద్యార్థుల ఎదుగుదలకు, మనసిక వత్తిడిని తగ్గించేందుకు ఎంతో దోహదం చేస్తాయన్నారు. మొయినాబాద్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ఛాలెంజర్ పాఠశాలలో 2025, 2026 కార్నివాల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా మొయినాబాద్ మండల విద్యాధికారి మల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత నైపుణ్యత వెలికి తీసేందుకు విద్యతోపాటు క్రీడా శక్తిని పెంపొందించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. విద్యార్థులకు కేవలం ఉన్నత విద్యను అందించడమే కాకుండా వారికి నైపుణ్యం ఉన్న క్రీడల్లో వారిని ప్రోత్సహించాలన్నారు.

ఛాలెంజర్ పాఠశాల నుండి వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి పాఠశాలకు సొంత క్రీడా మైదానం ఎంతో అవసరమన్నారు. విజ్ఞానంతో పాటు సాంకేతిక రంగాల్లో ప్రోత్సహించాలని, అది వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యార్థుల కోసం పాఠశాలలో ఏర్పాటుచేసిన పలు క్రీడల్లో ఆయనే స్వయంగా పాల్గొని విద్యార్థులను అలరింపజేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ తల్లిదండ్రి నమ్మకాన్ని వమ్ముచేయకుండా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని, కన్నవారికి, గురువులకు మంచి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఎం.ఈ.వోను స్కూల్ యాజమాణ్యం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయత ట్రస్ట్ సిఈఓ సయ్యద్ అనిజుద్దీన్, ట్రెజరర్ గౌరి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తధితరులు పాల్గొన్నారు.

# ఆచరణాత్మక పరిశోధనలు జరగాలి

సెంట్రల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జగదీశ్వర్‌రావు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 22, ప్రభాత వార్త:** ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఆచరణాత్మక పరిశోధనలు విస్తృతంగా జరగాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ బి. జగదీశ్వరరావు అన్నారు. పోచారం సర్కిల్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో నెక్స్ట్ జనరేషన్ ఎమర్జింగ్ మేటీరియల్స్ అంతర్జాతీయ సదస్సు సోమవారం జరిగింది. రెండు రోజుల పాటు జరిగే ఐసిఓఎన్‌జిఈఎమ్ 2025 అంతర్జాతీయ సదస్సుకు సెంట్రల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ బి. జగదీశ్వర్‌రావు, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ ఉప కులపతి టాటా నర్సింగ్‌రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీ, పర్యావరణ సమస్యలకు సంబంధించిన ప్రస్తుత సమస్యలను పరిష్కరించగల కొత్త పదార్థాలపై సమావేశంలో చర్చించాలని అన్నారు. విద్యార్థులు, పరిశోధకులు లోతుగా అభ్యసించడానికి తగిన వ్యూహాలు అమలు చేయాలని సూచించారు. నూతన ఆవిష్కరణల ద్వారా నిజమైన మేక్ ఇండియా సాంకేతికతలకు దారితీసే రోడ్ మ్యాప్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సదస్సుకు భారతదేశంతో పాటు విదేశాల నుండి పరిశ్రమల ప్రతినిధులు, పరిశోధకులు, అధ్యాపకులుసహా దాదాపు 180 మంది పాల్గొన్నారు. అనురాగ్ యూనివర్శిటీకు చెందిన వివిధ విభాగాల డీన్‌లు ప్రొఫెసర్ ముత్తారెడ్డి, వి. విజయ్‌కుమార్, కె. సుధీర్ రెడ్డి, వి. శ్రీనివాస్‌రావు, సతీశ్‌కుమార్, విష్ణుమూర్తి, కెఎస్. చలపతి, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ బి. జగదీశ్వర్‌రావు తదితరులు



ఆర్టీసీ బస్సును ఢీకొన్న మోటార్ సైకిల్ దృశ్యం

## బస్‌ను ఢీ కొన్నమోటర్ సైకిల్

**వ్యక్తి పరిస్థితి విషమం**

**నందిగామ, డిసెంబరు 22, ప్రభాతవార్త:** నందిగామ మండలం రంగాపూర్ శివారులో సోమవారం ఉదయం మహేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు దర్గా వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్నా మోటర్ సైకిల్ మితిమీరిన వేగంతో వస్తూ బస్ ను డీ కోరింది. ఈ ప్రమాదంలో మోటర్ సైకిల్ పై ఉన్నా వ్యక్తి కి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. మోటార్ సైకిల్ నడుపుతూ ఫోన్ మాట్లాడుతున్న సమయంలోనే ప్రమాదం చోటు చేసుకుందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై నందిగామ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివలింగానికి బోయపాటి శ్రీను పూజలు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన మరకత శివలింగానికి ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను సోమవారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెయ్యి సంవత్సరాల క్రితం నాటి ఆకుపచ్చ రంగు గల శివలింగానికి పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు. 11వ శతాబ్దంలో చాణుక్య రాజులు ఈ శివలింగాన్ని ప్రతిష్టించడం జరిగిందని, అయితే చందిప్ప గ్రామస్తులు ఆ శివలింగాన్ని భద్రంగా చూసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. పచ్చని పొలాల మధ్య శివాలయం ఉండడం వచ్చిన భక్తులకు ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు. పురాతన శివాలయం ఉందని తనకు చాలా లేటుగా తెలిసిందని చెప్పారు. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన అఖండ 2 చిత్రం బ్లాక్ బ్లస్టర్ అయిందని, సనాతన ధర్మం గురించి సినిమాలో చక్కగా తెరపై చూపించానని, ప్రతి హిందూ బంధువు తప్పకుండా సినిమాను వీక్షి ంచాలని కోరారు. మరల సమయం చూసుకొని కుటుంబ సభ్యులతో శివాలయానికి వస్తానని బోయపాటి శ్రీను తెలియజేశారు. పూజల అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, బోయపాటి శ్రీనుకు శివలింగం గల చిత్రపటాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఆలయానికి వచ్చిన భక్తులు, బోయపాటి శ్రీను ను చూడగానే ఆయనతో సెల్ఫీలు దిగి ముచ్చటపడ్డారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, ప్రధాన అర్చకుడు సాయి శివ, ప్రమోద్, జనరల్ సెక్రెటరీ జనార్ధన్, అన్నదాన సత్రం చైర్మన్ దర్శన్ గౌడ్ పాల్గొన్నారు.



## రామాలయంలో ప్రత్యేక పూజలు

**శామీర్‌పేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** దేవరయాంజాల్‌లోని శ్రీసీతారామస్వామి దేవస్థానంలో రామకోటి స్థూపం వార్షికోత్సవం సందర్భంగ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్‌లో శ్రీసీతారామస్వామి దేవాలయంలో రామకోటి స్థూపం వార్షికోత్సవంను పురస్కరించుకుని భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి వేదమంత్రాలతో అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పెండెం లక్ష్మినారాయణ దంపతులు, మాజీ చైర్మన్ దాసరి గోపాల్‌రెడ్డి దంపతులు, పురప్రముఖులు బెజగం ఆనంద్‌రావు దంపతులు, బెజగం నాగేంద్ర దంపతులు, మామిడి మధుసూదన్ పలువురు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, రామాలయం ధర్మకర్త ఎల్లంకి భారతి, పూజారి రామాచార్యులు, మాజీ ధర్మకర్త పట్నం నర్సింహ్మారెడ్డి, స్థానికులు సముద్రాల లక్ష్మయ్య, పెండెం యాదగిరి, రాజబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎస్.సురేశ్, కత్తి రమేశ్, పి.సాయిమనీష్, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.

## విద్యాభివృద్ధికి కృషి

**చేవెళ్ల, డిసెంబరు 22, ప్రభాతవార్త:** విద్యాభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎంపీపీ విజయలక్ష్మి మరమణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అల్లవాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు స్వంత నిధులు రూ. 3లక్షలతో ప్రీకాస్ట్, రూ. 50వేలతో మెయిన్ గేట్ వేయించి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... విద్యాభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో దాతాల సహకారం ఎంతో అవసరమన్నారు. విద్యకోసం తాను ఎల్లప్పుడు ముందుంటానని, పేద విద్యార్థుల చదువులకు తనవంతు సహాయసహకారాలు అందిస్తానని వెల్లడించారు. ఈకార్యక్రమంలో బీజేపీ యువనాయకులు డా. మల్గారి వైభవ్ రెడ్డి, సర్పంచ్ జుట్టు లావణ్యయాదయ్య, ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## నవీన్ గౌడ్ అదృశ్యం ,పోలీసులకు ఫిర్యాదు

**మొయినాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది, తాండూర్ నివాసి జీనుగుర్తి దస్తయ్య (60) కుమారుడు జీనుగుర్తి నవీన్ గౌడ్, (33) అదృశ్యం కేసులో మొయినాబాద్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దస్తయ్య ఫిర్యాదు మేరకు డిసెంబర్ 19న ఉదయం 11గంటలకు మొయినాబాద్ స్టాప్ వద్ద నవీన్ గౌడ్ తన తండ్రితో కలిసి తాండూర్ వెళ్తుండగా బస్సుదిగి తన భార్యవద్దకు వెళ్తానానని చెప్పి వెళ్లాడని కానీ అతడు తన భార్య వద్దకు వెళ్లలేదని అతని ఆచూకీ లెలియడంలేదని ఫిర్యాదుదారుడు తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**దుద్యాల్‌లో**

**దుద్యాల్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామా నుజన్ జన్మదినం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయులు విజయ రామారావు, గణిత ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ శ్రీనివాస రామా నుజన్ 1887 లో జన్మించి పిన్న వయస్సులో 32 సంవత్సరాలకే 1920లో మరణించారని, అతి తక్కువ వయసులో ప్రపంచంలోనే ఉన్నతమైన గణిత ఉపాధ్యాయునిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారన్నారు. భారత ప్రభుత్వం 2012లో శ్రీనివాస రామా నుజన్ జయంతిని జాతీయ గణిత దినో త్సవంగా ప్రకటించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మల్లప్ప, రాములు, సుధాకర్ రావు, శ్రీనివాస్, ముకుంద రెడ్డి, సాలి బాయి, వహీద్, విద్యార్థులు పాల్గొన్నారు.



రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

**సంస్కృతి స్కూల్లో**

**గణితంలో రాణించి సమాజానికి దిక్సూచిగా నిలవాలి**
**: స్కూల్ డైరెక్టర్ శశిపాల్ రెడ్డి**

**చేవెళ్ల, డిసెంబరు 22, ప్రభాతవార్త:** చేవెళ్ల మున్సిపల్ పరిధి పామెన వార్డులోని సంస్కృతి స్కూల్లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల డైరెక్టర్ శశిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్య జీవితంలో విద్యార్థుల గణితంలో రాణించి సమాజానికి దిక్సూచిగా నిలవాలని సూచించారు. గణిత శాస్త్ర ప్రదర్శనతో పాటు క్విజ్, మ్యాథ్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గణిత ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ రెహనా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తయారుచేసిన గణిత ప్రాజెక్టులు



శ్రీనివాస రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**విద్యార్థులకు బహుమతులను అందజేసిన..డిఇఓ**

**శామీర్‌పేట, డిసెంబరు 22, ప్రభాతవార్త:** తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగ విద్యా ర్థులకు క్విజ్, వ్యాసరచన పోటీ లు నిర్వహించారు. సోమవా రం శామీర్‌పేట మండలం తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ గణితశాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు గణితశాస్త్రంలో క్విజ్, వ్యాస రచన పోటీలను నిర్వహిం చారు. విద్యార్థులకు బహుమతుల ప్రధానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి విచ్చేసి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధాన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు తిరుమలేశ్, నాగశారద, అన్నపూర్ణ, శ్రీనివాస్‌రెడ్డి, రజిని, వరలక్ష్మి, శ్రీదేవి, మంజుల, పద్మ, భాగ్యరేఖ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

**విద్యార్థుల నుంచి సృజనాత్మకతను వెలికి తీసేందుకు మ్యాథ్స్ పోటీలు**



నాగారంలోని సెరినిటీ పాఠశాలలో మ్యాథ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల ప్రధానం జరిగిన దృశ్యం

**కీసర, డిసెంబరు 22, ప్రభాతవార్త**

విద్యార్థుల నుంచి సృజనాత్మకతను వెలికి తీయటానికే మ్యాథ్స్ పోటీలు నిర్వహించటం జరిగిందని సెరినిటీ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ నోముల జంగారెడ్డి తెలిపారు. సోమవారం కీసర మండలం నాగారంలోని సెరినిటి పాఠశాలలో విద్యార్థులకు మ్యాథ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగ పాఠశాల కరస్పాండెంట్ జంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న జ్ఞానాన్ని వెలికి తీసి వారిలో నూతన ఉత్తేజాన్ని నింపటానికి ఈ పోటీలు దోహదపడనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డిని ఆయన అభినందించారు. దీనికి సహకరించిన ఇన్నయ్య, ప్రణీత్‌లను కూడ అభినందించి వారిని సత్కరించారు. ఈ సందర్భంగ గణితశాస్త్ర ఉపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఐపిఎల్ క్రికెట్ మాదిరిగా విద్యార్థులను 10జట్లుగా గణితశాస్త్రంలో వివిధ రకాలుగ పోటీలు ఈ నెల 12వ తేదీ నుంచి 20వరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలు ఉత్సాహంగ హోరాహోరీగ జరిగినట్లు ఆయన తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో మ్యాథ్స్ డిఫెండర్స్ పై యూనిక్ మ్యాథర్స్ జట్టు అత్యున్నత ప్రతిభను చాటి విజేతగా నిలిచి 2025-26 మ్యాథ్స్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుందన్నారు. అదే విధంగ ఇంగ్లీష్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ ఫైనల్ పోటీల్లో ఇంగ్లీష్ గ్లాడియేటర్స్ పై ఇంగ్లీష్ ఇన్నిగేటర్స్ విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుందని వివరించారు. ఈ పోటీల్లో విశేష ప్రతిభను చాటిన విద్యార్థులను పాఠశాల ఛీఫ్ సెక్రటరీ నోముల వసంత అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

**..మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్**

**శామీర్‌పేట, డిసెంబరు 22, ప్రభాతవార్త**

నారాయణపూర్ గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలు యాదవ్ సందర్శించి పరిశీలించారు. సోమవారం మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని నారాయణ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయనతో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటు పలువురు నాయకులు పాల్గొని పరిశీలించారు. ప్రభుత్వ నుంచి మంజూరు పొందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లేవల్ నిర్మించుకున్న వారికి ఇప్పటి వరకు 3లక్షల40వేల రూపాయల చొప్పున ఒక్కొక్కరికి అందినట్లు, వారు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

# కొత్త సర్పంచ్‌లు వచ్చాశారోచ్..

## ఘనంగా ప్రమాణస్వీకారోత్సవాలు-ప్రజా సమస్యల పరిష్కారంలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని ప్రతిన



గాజీపూర్ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న హేమలత

**పెద్దేముల్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు నిస్వార్థంగా పని చేయాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యనిమనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలంలోని గాజీపూర్ గ్రామసర్పంచ్‌గా పట్లోల్ల హేమలత లాల్‌రెడ్డి,కందనెల్లి గ్రామసర్పంచ్‌గా భూమే యాదమ్మ శ్రీనివాస్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి నుంచి గ్రామపంచాయతీ పగ్గాలు సర్పంచ్ చేతు ల్లోనేనని, కదనరంగంలో కథనాయకులు మీరేనని అన్నారు. సర్పంచ్ అనేది పదవి కాదని బాధ్యత అని గుర్తు చేశారు.నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేయాలని అన్నారు. గ్రామంలో ఎంతో మంది ఉన్నా సర్పంచ్‌గా అవకాశం ఒక్కరికి మాత్రమే వస్తుందని,వచ్చిన అవకాశాన్ని గ్రామ ప్రజల కోసం పనిచేయాలని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు అదృష్ట వంతులని అన్నారు. గత రెండేళ్ళలో నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు విడుదల చేయబో తోందని అన్నారు. సర్పంచ్‌గా మీ పనితనం రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి పునాదులు కావాలని అన్నారు. ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, మాజీ వైస్ యంపిపి మధులత శ్రీనివాస్. యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కందనెల్లి మదుసుధన్‌రెడ్డి, పి.లాల్‌రెడ్డి, భూమే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లిలో**

**తలకొండపల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో సోమవారం నాడు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న ప్రమాణస్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి విజయోత్సవ సభ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న చేత సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గుజ్జుల మహేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమను ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని, పూర్తి గ్రామంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని, ప్రతి ఒక్కరూ గ్రామ ప్రజలు తమకు అండగా నిలవాలని ఆయన కోరారు. గెలుపొందిన వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న , కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు గుజ్జుల మహేష్‌తో పాటు గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషిచేస్తా**

**మర్పల్లి , డిసెంబరు 22, ప్రభాతవార్త:** పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మర్పల్లి గ్రామా సర్పంచ్ ఎం రామేశ్వర్ అన్నారు.సోమవారం మర్పల్లి గ్రామ పంచాయతీ వద్ద నూతన సర్పంచ్,పాలక వర్గంతో మర్పల్లి తహశీల్దార్ పురుషోత్తం,కార్యదర్శి లక్ష్మీకాంత్‌లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సహాయ సాకారాలతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

**ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**జిల్లేడు చౌదరి గూడెం, డిసెంబరు 22, ప్రభాతవార్త :** గ్రామాలలో నూతనంగా ఎంపికైన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మండలంలో రావిర్యాల, చౌదరిగుడా గ్రామ పంచాయతీ నూతన సర్పంచుల ప్రమాణ స్వీకరణోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై ఎంతో నమ్మకంతో ఓటు వేసి గెలిపించుకున్నారని వారి నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా వారికి కావలసిన పనులను చేయాల్సినబాధ్యత సర్పంచులపై ఉందన్నారు. ప్రభుత్వం నుండి విడుదలవుతున్న నిధులను గ్రామ అబివృద్ధి కోసం ఖర్చు చేయాలని ఆయన సూచించారు. గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా పనులు చేసుకుని గ్రామాలను పూర్తిస్థాయిలో తెలిపారు. గెలుపు ఓటములను సమానంగా భావించి ప్రతి ఒక్కరు ప్రజా శ్రేయస్సుకై పనులు చేయాలని సూచించారు. చౌదర్ గూడా గ్రామంలో అనేక సమస్యలు కొలువుదీరి ఉన్నాయని సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్‌లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. గ్రామంలో గల వార్డులలో సిసి రోడ్లు, అంతర్గత మరుగు కాలువల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.. నూతన గ్రామపంచాయతీ భవనం బస్టాండ్‌లో మౌలిక వసతులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలి వేంద్రం పల్లి రాజు, ఆంజనేయులు, బాలరాజు, భాస్కర్, వెంకట రాములు, గిరిధర్, శశిధర్, ఎలేశ్వర్, కృష్ణ, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**అధికార పార్టీకి గట్టి గుణపాఠం చెప్పారు**

**తలకొండపల్లి డిసెంబర్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ కు జరిగిన ఎన్నికల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగాహాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, రెండు సంవత్సరాలు పూర్తయిన ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, అందుకే అధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించారని ఆయన అన్నారు. తలకొండపల్లి మండలంలో గత మూడు పర్యాయాలుగా తాము బలపరిచిన అభ్యర్థులు అధిక స్థానాల్లో గెలుస్తున్నారని, ప్రస్తుతం మండలంలో 32 గ్రామపంచాయతీలో జరిగిన సర్పంచ్ ఎన్నికలో 20 స్థానాలకు పైచిలుకు సర్పంచులు బి ఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించా మని ఆయన అన్నారు. గెలిచిన సర్పంచులు తమ గ్రామాల్లోని సమస్యలను గుర్తించి ప్రజల మేలుచేకూర్చే విధంగా పనులు చేయాలని, ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచన చేశారు. అనంతరం గెలిచిన సర్పంచ్ వార్డు సభ్యులకు గెలిచిన సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం చేశారు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ ఈశ్వర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, సింగల్ విండో మాజీ డైరెక్టర్ బొజ్జ యాదయ్య, కుమార్ తోపాటు బి ఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌కొండతండాలో సర్పంచ్ రాములును సన్మానిస్తున్న టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లులో**

**ఆమనగల్లు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం పదవీ ప్రమాణాలు చేశారు. మండల పరిధిలోని 13 పంచాయతీలో 13మంది సర్పంచులు, ఉపసర్పంచులతోపాటు 99మంది వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలను స్వీకరించారు. ఆయా పంచాయతీల వద్ద ప్రత్యేక అదికారులు పాలకవర్గాల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా పలు పంచాయతీ కార్యాలయాల వద్ద పండగ వాతావరణం నెలకొంది. పలు కార్యాలయాలను రంగులు, పూలతో అలంకరించి ముస్తాబు చేసి శోభాయమానంగా తీర్చిదిద్ది ఆకట్టుకున్నారు. ప్రమాణ స్వీకారం సందర్బంగా పాలకవర్గాల అభిమానులు, గ్రామాల ప్రజలు, కుటుంబ సభ్యులతో సందడి నెలకొన్నది. ప్రమాణ స్వీకారం సంధర్బంగా పలువురు సర్పంచులు భావోద్వేగానికి గురయ్యారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము వమ్ము చేయకుండా గ్రామాభివృద్దికి తమవంతు పాత్ర పోషిస్తామని పలువురు సర్పంచులు తెలిపారు. కోనాపూర్ గ్రామ సర్పంచ్ బెల్లం కొండశ్రీలతసైదులు, శంకర్‌కొండతండా గ్రామ సర్పంచ్ మండ్లి రాములు, మేడిగడ్డతండా గ్రామసర్పంచ్ రాజేశ్వరి మల్లేశ్‌నాయక్, మంగళపల్లి గ్రామ సర్పంచు కరంటోతు మౌనికశివ, చింతలపల్లి గ్రామసర్పంచ్ కొప్పు యాదయ్య, రాంనుంతల గ్రామసర్పంచ్ శ్రీనునాయక్, ఆకుతోటపల్లి గ్రామసర్పంచు న్యాలపట్ల నరేందర్‌రెడ్డి, శెట్టిపల్లి గ్రామసర్పంచ్ తెల్లమల్ల జంగమ్మ, సింగంపల్లి గ్రామ సర్పంచ్ శానమోని సత్యం, పోలెపల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య, కొత్తకుంటతండా గ్రామ సర్పంచ్ పత్యనాయక్, చెన్నంపల్లి గ్రామ సర్పంచ్ ప్రశాంతిరవికుమార్. సీతారాంనగర్‌తండా గ్రామసర్పంచ్ సరితగోపాల్‌లు తమ పాలకవర్గంతో కలిసి ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు.

**శ్రామికుడి నుంచి సర్పంచ్ స్థాయికి...**

**నందిగామ డిసెంబర్ 22 ప్రభాతవార్త :** నందిగామ గ్రామంలో సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి ఇంతింతై వటుడితై అన్నట్లుగా చిన్నతనంలోనే చదువుకు స్వస్తి పలికి కుటుంబ భారాన్ని మోస్తూ ఇనుప కంపెనీలో శ్రామికుడిగా చెమట చిందించి.. మంచికి మారుపేరుగా.. సేవల్లో జనం గుండె చప్పుడైన కొమ్ము కృష్ణ 2013 సం.లో రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. నందిగామ ఎస్సీ రిజర్వేషన్ కావడంతో సర్పంచిగా గెలిచి ఐదేళ్లు ప్రజలు మెచ్చిన నచ్చిన నేతగా పనిచేశారు. 2019లో జనరల్‌గా కేటాయించారు. ప్రజల కోరిక మేరకు సర్పంచ్ బరిలో దిగారు. హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. అప్పుడే వచ్చిన ఎంపిటిసి ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ స్థానం నుండి పోటీచేసి ఎంపిటిసిగా గెలుపొందారు. ప్రజల ఆదరాభిమానాలు,మన్ననలు పొంది ఈ నెల11న జరిగిన పంచాయతీ ఎన్నికలో సర్పంచ్‌గా పోటీ చేసి 952 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది తన రాజకీయ ప్రస్థానాన్ని పదిలం చేసుకున్నాం. నందిగామ మండలంలో ఆపదలో సాపదలో ఆపద్బాంధవునిగా మంచి పేరుంది.. నందిగామ ప్రజలకు వరంలా మారిన కొమ్ము కృష్ణ సోమవారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కొమ్ము కృష్ణ అను నేను.. ప్రమాణ స్వీకారం చేస్తుండగా కాంగ్రెస్ కార్యకర్తలు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

నందిగామ మండలంలో 18 గ్రామపంచాయతీలో సోమవారం కొత్త సర్పంచ్,ఉపసర్పంచ్‌ల, వార్డు సభ్యుల పాలక మండలి ప్రమాణ స్వీకారోత్స్నవ పండగ వాతావరణంలో ఉల్లాసంగా కొనసాగింది. నందిగామలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్ లు ప్రమాణ స్వీకారోత్స్నవ చేశారు. అంతిరెడ్డిగూడ మంజుల యాదగిరి, నర్సప్పగూడ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్, చేగూర్ మంకాల శ్రీశైలం, బండోనిగూడ జెట్టా కుమార్, బుగ్గోనిగూడ బుగ్గ సాలయ్య, మేకగూడ రమావత్ మారు రాజు నాయక్,రంగాపూర్ గోవు అంజమ్మ, సిడి తండా ముడావత్ గబ్రుచౌహన్, వెంకమ్మ గూడ గొర్లపల్లి అశోక్,అప్పరెడ్డి గూడ మల్లేష్,వీర్లపల్లి పాండు నాయక్, మొదల్లగూడ అరుణ రాజు,మామిడిపల్లి హనుమంత్ రెడ్డి, ఈదులపల్లి సులోచన గణేష్, మోత్కులగూడ లావణ్య రమేష్ , తాళ్ళగూడ గోవింద్ గౌడ్ తదితర సర్పంచులు, ఉప సర్పంచ్లు,వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

**ఎంపి మల్లురవి హాజరు**

**తలకొండపల్లి డిసెంబర్ 22 , ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో నిర్వహించిన సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవానికి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరైనారు. పడకల్ సర్పంచ్‌గా డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి, గెలుపొందడంతో వారు ముఖ్యఅతిథిగా హాజరై ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ప్రజలకు అవసరం మౌలిక సౌకర్యాలను కల్పించి ప్రజల మన్ననలను పొందుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, తాసిల్దార్ రమేష్, డిప్యూటీ తాసిల్దార్ సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం కేశవులు, రమేష్, శ్రీనివాసమూర్తి తో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కేశంపేటలో**

**కేశంపేట, డిసెంబరు 22 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొంది, సర్పంచులుగా, ఉప సర్పంచులుగా, మరియు వార్డు సభ్యులుగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వంచించకుండా రాజకీయాలకు అతీతంగా, ప్రజాసేవే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. త్రాగునీరు, పారిశుద్ధం, విద్య, ఆరోగ్యం, రహదారులు, ఉపాధి అవకాశాల వంటి ప్రాథమిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు చేరేలా పారదర్శకంగా అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. అవినీతి, వివక్షకు తావులేకుండా న్యాయం, సమానత్వంతో పాలన సాగించాలని అన్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడంలో మీరు విజయం సాధించాలని కోరుకుంటూ, ప్రమాణ స్వీకారం చేసిన ప్రతి సర్పంచ్ లకు ఉప సర్పంచ్ లకు మరియు వార్డు మెంబర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



ఆకుతోటపల్లిలో సర్పంచ్ న్యాలపట్ల నరేందర్‌రెడ్డి చేత ప్రమాణం చేయిస్తున్న ఎంపిడిఓ మాధురి కుసుమ

**గ్రామ అభివృద్ధి నా లక్ష్యం**

**కేశంపేట డిసెంబర్ 22 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బీసా కవితా కరుణాకర్ రెడ్డి అను నేను గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని దైవసాక్షి గా ప్రమాణం చేస్తున్నానని సర్పంచ్ బీస తవితా కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా నన్నారు. ప్రజలు నాపై నమ్మకంతో నాకు ఓటు వేసి గెలిపించారని ఆ నమ్మకానికి అనుగుణంగా అందరి మన్ననలు పొందేలా గ్రామ ప్రజల అందరిని కలుపుకొని గ్రామన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. అనంతరం ఉప సర్పంచ్ రవి నాయక్‌తో పాటు తొమ్మిది మంది వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీసా కరుణాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గుత్తి రంగయ్య, మాజీ సర్పంచ్ భీమయ్య, వార్డు సభ్యులు వసంత, నర్సింలు, నరేష్, సంతోషా, చంద్రయ్య, ప్రేమలత, నాయకులు వెంకట్ రెడ్డి, నర్సింహారెడ్డి, గుత్తి శేఖర్, చంద్రయ్య, రామచంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కాకునూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బుడ్డోల్ల రాజు అను నేను దేవుడి సాక్షి గా గ్రామ ప్రజల సాక్షి గా ప్రమాణం చేస్తున్నాను. అంటూ కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో నూతన గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన బుడ్డోల్ల రాజు తన వార్డు సభ్యులు వలికే శ్రీనివాస్ ముదిరాజ్, సి మల శ్రీనివాస్, ఆరే రాఘవేందర్ ముదిరాజ్, దన్నే రామకృష్ణ, లతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. కాకునూరు గ్రామ ఉపసర్పంచ్ గా జట్టూరి జయమ్మ, వార్డు సభ్యులుగా కొరుదు నర్సింలు, సొంటె జంగయ్య, మోటే యాదమ్మ, ఎదురే అరుణమ్మ, ఎట్ట బాలమని లు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను కాకునూరు పంచాయతీ కార్యదర్శి ధనుంజయ ప్రమాణ శ్రీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ కాకునూరు గ్రామ అభివృధి కోసం అందరం కలిసి కట్టుగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ అనునిత్యం గ్రామ ప్రజల మన్ననాలను పొందేలా కృషి చేద్దామని గ్రామాన్ని ఏలాంటి సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుదామని అన్నారు, ఎన్నికలవరకే పోటీ ఉంటుందని పోటీలో ఒకరే గెలుస్తారని ఇప్పుడు ఎన్నికలు అయిపోయాయి కనుక పార్టీలకు అతీతంగా కులమాతలకు తావులేకుండా గ్రామభివృద్ధి కొరకు అందరం కలిసి మెలిసి గ్రామాన్ని కేశంపేట మండలంలోనే కాకునూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**పాపిరెడ్డిగూడలో ..**

**కేశంపేట డిసెంబర్ 22 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోనిపాపిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ శశిరేఖ యాదయ్య, డిప్యూటీ సర్పంచ్ తాండ్ర జ్యోతి మరియు వార్డ్ మెంబర్ లందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. మన జాతిపిత మహాత్మా గాంధీ గారు కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరిస్తూ మన గ్రామాలలో త్రికరణశుద్ధితో పాలనను కొనసాగిస్తూ గ్రామ ప్రజల మండలాలు పొందుతూ ముందుకు సాగాలని సూచించారు.

**ప్రమాణ స్వీకారం రోజే ప్రజలకు సేవ**

**కేశంపేట డిసెంబర్ 22 ప్రభాతవార్త :** గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజే గ్రామస్తులకు చేయూతనందించి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇద్దరు వ్యక్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొన్నాడు. కేశంపేట మండలం సంగెం గ్రామంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ గా గన్నోజు వేణుగోపాల చారి, ఉప సర్పంచ్ గా ఎండి షకిల్ , వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

**పంచాయతీల అభివృద్ధికి పాటుపడతాం**

**చౌదపూర్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :** నూతనంగా ఎన్నికైన సర్పంచుల భాగస్వామ్యంతో గ్రామపంచాయతీల అభివృద్ధికి పాటుపడతామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.. సోమవారం మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఎమ్మెల్యే సన్మానించారు.. వారి గ్రామాలలో రోడ్లు, డ్రైనేజి, తదితర అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు..మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, ఎంపిడిఓ సోమలింగం, సర్పంచులు నాగరాజు, నవీన్, మధుసుధన్ రెడ్డి, భాస్కర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

**యాచారంలో ..**

**యాచారం, డిసెంబరు 22, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. యాచారం మండల పరిధిలోని ఆయా గ్రామాల లో అయ్యవారి గూడా సర్పంచ్ నక్క అలివేలు వెంకటేశ్ ఉపసర్పంచ్ సభావత్ కిషన్, చింతపట్ల సర్పంచ్ తోట రమేష్ ఉప సర్పంచ్ కైతి శ్రీనివాసరెడ్డి, చౌదర్పల్లి సర్పంచ్ కేశముని రాజు ఉప సర్పంచ్ గౌరిగే శ్రీశైలం, ధర్మన్నగూడ సర్పంచ్ పండుగ పద్మావతి ఉప సర్పంచ్ గౌర నాగరాజు,గడ్డ మల్లయ్య గూడ సర్పంచ్ అర్చన మంగా జంగయ్య ఉప సర్పంచ్ గౌర లక్ష్మయ్య, గున్ గల్ సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి ఉప సర్పంచ్ మచ్చ అనిల్ కుమార్, కేసి తండా సర్పంచ్ జరుపుల రమేష్ ఉప సర్పంచ్ జరుపుల మున్న, కొత్తపల్లి సర్పంచ్ చిక్కుడు వెన్నెల ఉపసర్పంచ్ కాలే అనిత, కురుమిద్ద సర్పంచ్ నీలం శ్రీ విద్య ఉపసర్పంచ్ అనెమోని రవీందర్, మల్కిజ్ గూడా సర్పంచ్ దేరంగుల శంకర్ ఉప సర్పంచ్ రెడ్డి మోని శిరీష, మాల్ సర్పంచ్ బెల్లి అశోక్ ఉప సర్పంచ్ కొండాపురం మల్లమ్మ, మంతన్ గౌరెల్లి సర్పంచ్ కోర్ర అరవింద్ ఉప సర్పంచ్ యాట శ్రీనివాస్, మేడిపల్లి సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఉప సర్పంచ్ డి మధుకర్ రెడ్డి, మొండి గౌరెల్లి సర్పంచ్ కొలను రమాదేవి ఉపసర్పంచ్ బడే కుమార్, నల్లవెల్లి సర్పంచ్ సభావత్ కిషన్ ఉప సర్పంచ్ కాసాని రవి,నానక్ నగర్ సర్పంచ్ సంగం చైతన్యరాజు ఉప సర్పంచ్ ముత్యాల అనిత, నందివనపర్తి సర్పంచ్ రాయి కంటి విజయ్ కుమార్ ఉప సర్పంచ్ జెనిగే శ్రీశైలం, నజ్దిక్ సింగారం సర్పంచ్ బోడ కృష్ణయ్య ఉపసర్పంచ్ వి రవీందర్ రెడ్డి, తక్కలపల్లి సర్పంచ్ నరేంద్రరెడ్డి ఉప సర్పంచ్ కంబాలపల్లి సువర్ణ, తక్కలపల్లి తండా సర్పంచ్ కౌసల్య రామత్ ఉప సర్పంచ్ విస్లావత్ రాజు, తాటిపర్తి సర్పంచ్ నీలం ఝాన్సీ ఉపసర్పంచ్ ముప్పిడి రమేష్, తమ్మలోనిగూడా సర్పంచ్ దెంది రాంరెడ్డి ఉప సర్పంచ్ కాలే శ్రీశైలం,తూలేక్కరుదు సర్పంచ్ ఆంబోజీ రమేష్ ఉప సర్పంచ్ ఏ శ్రీకాంత్, యాచారం సర్పంచ్ మస్కు అనిత శరణం ఉప సర్పంచ్ కుమ్మరిగూడ మంగ కృష్ణ గ్రామ పంచాయతీలలో సమావేశం ఏర్పాటు చేసి సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. అన్ని గ్రామ పంచాయతీలలో మొదటి సమావేశం నిర్వహించుకున్నారు.



నూతన సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**కొందుర్గు మండలంలో**

**కొందుర్గు డిసెంబర్ 22 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు సర్పంచులు గా అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం నాడు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికలపై మండల ప్రత్యేక అధికారులు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల చేత ప్రజల అర్షధ్వనాల మధ్య ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అజం అల్లీ, ఎంపీడీవో లక్ష్మి అనురాధ, ఎంపీఓ విజయకుమార్ పాల్, ఎంఈఓ గాయత్రీ, ఏపీఓ నర్సింగ్ రావు, మాజీ వైసిపి రాజేష్ పటేల్, పంచాయతీ కార్యదర్శులు వివిధ పార్టీల నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**శంషాబాద్‌లో**

**రంగారెడ్డి(శంషాబాద్), డిసెంబర్ 22, ప్రభాతవార్త;** అంగరంగ వైభవంగా ముస్తాబు చేసిన గ్రామపంచాయతీ కార్యా లయాలు... నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ఆనందోత్సవాలు... లాంఛనంగా ప్రమాణ స్వీకారోత్సవాలు... మిఠాయిలు పంచుకోవడం... బాణసంచా కాలుస్తూ బానసంచా కాలుస్తూ... వైభవంగా సన్మాన ఉత్సవాలు... స్వాగతం.. ఇలా సోమవారము శంషాబాద్ మండలం 21 గ్రామపంచాయతీలలో నూతన పాలకుల సంబరాలంబరాన్నంటినవి. ఎటు చూసినా వేడుకగా పండగ వాతావరణం కనిపించింది. పాలమాకుల, పెద్ద తూప్రా, పెదతూ ప్రతాండ పెద్ద షాపూర్, నర్కోడ, కవ్వగూడా, పెద్ద షాపూర్ తండా, మదనపల్లి తండా, మదనపల్లి, చౌదరిగుడా తదితర గ్రామ పంచాయతీలలో నూతన పాలకులు కొలువుదీరారు...

**జనం కోసం పనిచేసే వారికి ఆదరణ**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

ప్రజల నమ్మకంతో సాధించిన ఎన్నికల విజయం స్ఫూర్తితో స్థానిక ప్రజా ప్రతినిధులు ఆదర్శవంతమైన పాలన చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. జనం కోసం పని చేసే వారికి ఎప్పుడూ ఆదరణ ఉంటుందని అన్నారు. సోమవారం శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్, పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారోత్సవం అనంతరము నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను పలువురు ఘనంగా సన్మానించారు. నూతన సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు తనపై నమ్మకంతో అందించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గూడెపు కుమార్, వాడు సభ్యులు బేగం ,నీరజ, సంధ్యా, సుమలత, రాజేష్, నర్సింగ్ రావు, చంద్రశేఖర్, అజయ్, అర్చన కుమారి, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ శంకర్ శివరాం తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నర్కోడ గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిదెందుకు అహర్నిశలు కృషి చేస్తామని నూతన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ తెలిపారు. పంచాయతీలో ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు. మదనపల్లి నూతన సర్పంచిగా కృష్ణమోని మోనిక తో పాటు పంచాయతీ పాలకులు ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. పెదతూప్రలో అంకం సుమలత రాజు యాదవ్, పెదతు ప్రతాండాలో బిఖ్యానాయక్, పెద్ద షాపూర్ లో సునీత సత్యనారాయణ గౌడ్, మదనపల్లి తండాలో మోహన్ నీలా మోహన్, పెద్ద షాపూర్ తండాలో రవి నాయక్ తదితరులు ప్రమాణ స్వీకారంతోపాటు పదవి బాధ్యతలు స్వీకరించారు.

**చేవెళ్లలో ..**

**చేవెళ్ల, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** చేవెళ్ల మండలంలోని 25గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించిన సర్పంచులు సోమవారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఆయా గ్రామ ప్రత్యేకాధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. సర్పంచ్ అనే నేను అంటూ మీర్జగూడ సర్పంచ్ పర్వేద సుష్మామల్లేష్, చన్వెల్లి సర్పంచ్ ప్రభాకర్రెడ్డి, అల్లవాడ సర్పంచ్ జుట్టు లావణ్యాయాదయ్య, అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామి, ఆలూర్ సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్ గౌడ్, బస్తేపూర్ సర్పంచ్ లక్ష్మి శివరాజు, దేవరంపల్లి సర్పంచ్ బచ్చంగారి మనీలనరహారిరెడ్డి, ఈర్లపల్లి సర్పంచ్ ముత్తంగి లావణ్యారాజశేఖర్, గొల్లపల్లి సర్పంచ్ లొంక శ్రీనివాస్ గౌడ్, గొల్లగూడ సర్పంచ్ చెవుల నిర్మలనర్సింలు, గుండాల సర్పంచ్ నక్క బుచ్చిరెడ్డి, హస్తేపూర్ సర్పంచ్ జ్యోతిభూపాల్, కమ్మెట సర్పంచ్ ముంద్రిక పద్మాకృష్ణాగౌడ్, ఖానాపూర్ సర్పంచ్ గజ్జగాని సింధూరవెంకటేశ్, కౌకుంట్ల సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి, కుమ్మెర సర్పంచ్ చెన్నోళ్ల అనురాధ అశోక్, ముడిమ్యాల సర్పంచ్ గౌడిచర్ల శ్రీనివాస్, నాంచేరి సర్పంచ్ పూలుమామిడి ఆశోక్, న్యాలట సర్పంచ్ బుచ్చయ్య, రావులపల్లి సర్పంచ్ గోటూరి రాంచెంద్రయ్య, రేగడి ఘనాపూర్ సర్పంచ్ తిప్పని మాధవిరాంరెడ్డి, సింగప్పగూడ సర్పంచ్ ఇటికెపల్లి రవి, తల్లారం సర్పంచ్ కావలి లక్ష్మి ప్రసన్నశేఖర్, తంగడపల్లి సర్పంచ్ పామెన రాములు, ఎన్కేపల్లి సర్పంచ్ మహిపాల్రెడ్డిలు ప్రమాణస్వీకారం చేపట్టిన బాధ్యతలు స్వీకరించారు. గ్రామాలాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, గ్రామస్తుల నమ్మకాలను వమ్ము చేయకుండా గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కొత్త సర్పంచులు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం చేసిన కొత్త సర్పంచుల పాలకవర్గాలకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, ఎంఈవో పురన్దాస్, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు ఉన్నారు.



సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కొమ్ము కృష్ణను పూల బొకే ఇచ్చి సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్య తనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి (రెవెన్యూ) సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమ స్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, (రెవెన్యూ) డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికిప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (29) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ- 06, ఇతర శాఖలకు - 23, మొత్తం 29 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సి పల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరిం టెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో స్త్రీ శక్తిని చాటండి

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠం వైస్ చైర్మన్ ప్రీతి భద్ర రెడ్డి, గెషన్ డిస్సానాయకే - మినిస్టర్, కౌన్సెలింగ్ (శ్రీలంక), గోకుల్ బెసంట్ - మినిస్టర్, కల్చర్ (నేపాల్), మహమద్ ఫైసల్ - మినిస్టర్, ప్రెస్ (బాంగ్లాదేశ్), అరుణ, పద్మశ్రీ గడ్డం పద్మజ రెడ్డి, శైలజ అధికారి (నేపాల్), ఉమా సుధీర్. మహిళా నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణకు మాక్ డ్రిల్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 22, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా పరిధిలోని చర్లపల్లిలో ఉన్న పరిశ్రమల ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ (ఐఒసిఎల్) వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు మాక్ డ్రిల్ కార్యక్రమం జరిగింది. సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ విపత్తు నిర్వాహణ ప్రాధికార సంస్థ మార్గనిర్దేశకత్వంలో, తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ చర్లపల్లి స్మార్ట్ టర్మినల్ (హైదరాబాద్ టర్మినల్) చర్లపల్లిలో మాక్ డ్రిల్ కార్యక్రమం జరిగింది. ఎన్‌డిఆర్ఎఫ్, ఆర్‌డిఎఫ్, మెడికల్, ఫైర్, పరిశ్రమల, పొలిషన్ కంట్రోల్‌బోర్డు, పోలీసు, ట్రాఫిక్ పోలీసు, సివిల్ సప్లయి, ఎనిమల్ హజ్‌బెండరీ, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, జిహెచ్ఎంసి, లాజిస్టిక్స్ ఆయా శాఖల వారు ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**నందిగామ డిసెంబర్ 22 ప్రభాతవార్త :** నందిగామ మండలం మేకగూడ గ్రామంలో సర్పంచ్ రమావత్ మారు రాజునాయక్ ప్రమాణ స్వీకారం ప్రమాణ స్వీకారోత్సవ అనంతరం విద్యార్థులకు పేకరూప దుస్తులు వితరణ చేశారు. ప్రైమరీ స్కూల్, హై స్కూల్ విద్యార్థులు సుమారు 210 మంది విద్యార్థులకు టై, బెల్ట్, షూ, బూట్లు, దుస్తులు బ్యాగులు వితరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమావత్ మారు రాజు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల శ్రీశైలం,ఎడ్ల వెంకటేష్,కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు.

## రామానుజన్ జీవితం ఆదర్శనీయం

**శామీర్‌పేట, డిసెంబరు 22, ప్రభాతవార్త :** గణిత శాస్త్రంలో ప్రపంచాన్నే అబ్బురపరిచిన మహామేధావి ప్రపంచ గణిత శాస్త్రవేత్త,భారత గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ అని మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ గణితశాస్త్రవేత్త,భారత గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతి కార్యక్రమం జరిగింది. శ్రీనివాస్‌రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి బి.జైపాల్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ గణితశాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ శాస్త్రీయ విద్యాభ్యాసం లేకుండానే స్వయం కృషితో గణిత శాస్త్రంలో ప్రపంచాన్నే అబ్బుర పరిచారన్నారు. సంఖ్యాశాస్త్రం, గణిత విశ్లేషణ, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు వంటి క్లిష్టమైన గణిత విభాగాల్లో ఆయన చేసిన కృషి అపూర్వమని అన్నారు. ఎవరు పరిష్కరించలేమనుకున్న సమస్యలను కూడ రామానుజన్ సులభంగ పరిష్కారాలు కనుగొన్నట్లు ఆయన గుర్తు చేశారు.